ఒప్పుడు ప్రజాసేవే పరమావధిగా నేతలు రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ఇప్పుడు రాజకీయాలు మరీ 'కాస్లీ' అయిపోయాయి. 'పైసా' ఉంటేనే పవర్ వస్తుందనే ధోరణిలో నేతలు డబ్బులు ఎగజల్లుతున్నారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో అది కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఓ వార్డు కౌన్సిలర్ కావాలంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అంత ఆషామాషీ కాదని తెలుస్తోంది. జనగామ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచార పర్వం సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఇక మంగళవారం ఆయా వార్డుల్లో బరిలో ఉన్న నేతలు ఓటరును ప్రసన్న చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారడంలో సందేహం లేదు.


*- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా, ఎడిటర్*


# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 75 | బుధవారం, 11 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4



## 2 కౌన్సిలర్ పీఠం..

# వెరీ కాస్లీ!

## మున్సి'పోల్స్'లో అంతా.. 'నోటు' రాజకీయమే..!

- ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేల రేటు
- వార్డుకు రూ.30 లక్షల నుంచి కోటీపైనే వ్యయం
- అయినా గెలుపు మాట.. దేవుడెరుగు..!

---



### మహాశివరాత్రి జాతరకు రావాలని..

## కలెక్టర్‌కు ఆహ్వానం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 14 నుండి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళ్లి కలెక్టర్ కు అందజేశారు. అలాగే జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కు ఆహ్వానం పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికలకు


## అంతా రెడీ

- అందరూ సహకరించాలి
- ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



3 లో



# కౌన్సిలర్ పీఠం..
# వెరీ కాస్లీ!

## మున్సి'పోల్స్'లో 'నోటు' రాజకీయం..!

(ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా)

- ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేల రేటు
- వార్డుకు రూ.30 లక్షల నుంచి కోటిపైనే వ్యయం
- అయినా గెలుపు మాట దేవుడెరుగు..!

ఒప్పుడు ప్రజాసేవే పరమావధిగా నేతలు రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ఇప్పుడు రాజకీయాలు మరీ 'కాస్లీ' అయిపోయాయి. 'పైసా' ఉంటేనే పవర్ వస్తుందనే ధోరణిలో నేతలు డబ్బులు ఎగజల్లుతున్నారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో అది కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఓ వార్డు కౌన్సిలర్ కావాలంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అంత ఆషామాషీ కాదని తెలుస్తోంది. జనగామ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచార పర్వం సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఇక మంగళవారం ఆయా వార్డుల్లో బరిలో ఉన్న నేతలు ఓటరును ప్రసన్న చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారడంలో సందేహం లేదు.

### వార్డు నుంచి బట్టి రేటు..

జనగామలోని 30 వార్డుల్లో ఓటర్లను అకట్టుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఒకరిని మించి ఒకరు పోటీపడుతున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల హడావుడి ప్రారంభం నుంచి మందు, విందులు ఇచ్చిన అభ్యర్థులు ఇక పోలింగ్ ముందు రోజు జోరుగా నగదు పంపిణీ చేసినట్టు తెలిసింది. వార్డులో తమకు ఉన్న ప్రత్యర్థిని బట్టి ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు రేటు నిర్ణయించుకున్నట్టు సమాచారం.



ఇక ఈ సారి మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీ జనరల్కు రిజ్వర్ కావడంతో పోటీలో బీసీ అభ్యర్థులు చైర్మన్ గిరి కోసం ఇష్టారీతిలో డబ్బులు ఖర్చు చేస్తున్నారని సమాచారం. పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు, కుమరువాడ, గుండ్లగడ్డ వైపు ఉన్న కొన్ని వార్డుల్లో విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ జరిగినట్టు తెలిసింది. ఒక్కో అభ్యర్థి వార్డులో రూ.30 లక్షల నుంచి రూ.కోటీ.. ఆ పైచిలుకు ఖర్చు చేస్తున్నట్టు తెలుస్తోంది.

### నోటు కోసం పడిగాపులు..

'ఓటు హక్కు వజ్రాయుధం.. ఓటును అమ్ముకోవద్దు..' అంటూ ఇటు అధికారులు, పలు స్వచ్ఛం సంస్థల ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు ఎన్ని ప్రచారాలు చేస్తున్నా.. ఓటర్లకు మాత్రం అవి చెవికెక్కడం లేదని తెలుస్తోంది. లీడర్లు పంచే డబ్బుల కోసం ఇంటి ముందు కూర్చుని పడిగాపులు కాస్తున్నారంటే ఓటరు చైతన్యం ఏవిధంగా మనం అర్థం చేసుకోవచ్చు. పట్టణంలోని కొన్ని వార్డుల్లో మంగళవారం ఉదయం నుంచే డబ్బుల పంపిణీ షురూ కాగా.. కొన్ని చోట్ల అర్ధ రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు నగదు పంపిణీ జరిగినట్టు తెలుస్తోంది. అయితే ఈ మొత్తం తతంగాన్ని ఎన్నికల అధికారులు చూసీ చూడనట్టు వదిలేయండం గమనార్హం.




---

### ఆడబిడ్డల బతుకమ్మ

# స్థలానికే ఎసరు

- దాతల త్యాగాన్ని మింగేస్తున్న దగాకోరులు
- రంగయ్యపల్లిలో వెలుగుచూసిన భూ అక్రమం
- లక్షల విలువైన 30 గుంటల భూమిపై తప్పుడు పట్టా
- మంత్రి భూమిపూజ చేసిన స్థలంలోనే అక్రమ రిజిస్ట్రేషన్
- జిల్లా కలెక్టర్‌కు రంగయ్యపల్లి గ్రామస్తుల భారీ వినతి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వాలు, దాతలు ముందడుగు వేస్తుంటే... ఆ త్యాగాలనే లక్ష్యంగా చేసుకుని కొందరు స్వార్థపరులు సామాజిక ఆస్తులను కబ్జా చేస్తున్న దుర్ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో వెలుగుచూసింది. ఆడబిడ్డల బతుకమ్మ పండుగ కోసం కేటాయించాల్సిన స్థలాన్ని తప్పుడు పత్రాలతో అక్రమంగా పట్టా చేసుకున్న ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది.

**దాత సంకల్పానికి అడ్డుగా అక్రమార్జన**

గ్రామంలోని బాలికలు, మహిళలు బతుకమ్మ పండుగను నిర్వహించుకునేందుకు సరైన స్థలం లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించిన గ్రామానికి చెందిన లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చారు. వంగర గ్రామ గౌడ సంఘం వద్ద ఉన్న సర్వే నంబర్ 177/C పరిధిలోని, సుమారు 30 లక్షల రూపాయల విలువైన 30 గుంటల భూమిని తన సొంత ఖర్చుతో సేకరించి, మోడల్ బతుకమ్మ ఘాట్‌గా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీకి అప్పగిస్తానని గ్రామసాక్షిగా ప్రకటించారు. ఈ ప్రయత్నాన్ని గుర్తించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రంగయ్యపల్లికి విచ్చేసి, అదే స్థలంలో భూమి పూజ నిర్వహించి, ప్రభుత్వ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**అధికారుల కళ్లుగప్పి అక్రమ పట్టా**

ఇంత పవిత్రమైన లక్ష్యంతో సాగుతున్న ప్రక్రియకు అడ్డుగా, గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 177/Cకు సంబంధించి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, రెవెన్యూ రికార్డుల్లో తన పేరును అక్రమంగా చేర్చుకున్నట్లు గ్రామ పంచాయతీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ భూమిపై ఎలాంటి హక్కు లేకపోయినా, అధికారులను తప్పుదోవ పట్టించి పట్టా పొందడమే కాకుండా, రైతుబంధు, రుణమాఫీ వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిని కూడా చట్టవిరుద్ధంగా పొందుతున్నాడని వారు మండిపడుతున్నారు.

**జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి**

ఈ భూ అక్రమంపై రంగయ్యపల్లి గ్రామ ప్రజలు ఏకమై హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. దాత భూమిని గ్రామానికి అప్పగించే క్రమంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ పెద్ద అడ్డంకిగా మారిందని వారు విన్నవించారు.తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ పట్టాను రద్దు చేయాలని, తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


**ఆడబిడ్డల ఆత్మగౌరవానికి పోరాటం**

"బతుకమ్మ మా సంస్కృతి మా ఆత్మగౌరవం. ఆడబిడ్డల పండుగ కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తే చూస్తూ ఊరుకోం" అని గ్రామ మహిళలు హెచ్చరిస్తున్నారు. జిల్లా యంత్రాంగం స్పందించకపోతే మండల కేంద్రంలో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

---

# గురుకుల విద్యార్థినుల నిరసన

**మడికొండ, మన చౌరాస్తా :** మడికొండ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల వసతి గృహం ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి వ్యవహారశైలిని నిరసిస్తూ స్వేరోస్ ఆధ్శర్యంలో విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. 12 మంది విద్యార్థులను కిందపడేసి చితక బాధడంతో ఈరోజు విద్యార్థులందరూ కలిసి గేటు తోచుకొని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించారు. ప్రిన్సిపాల్ ని పూర్తిగా విధుల నుంచి తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థులు సివిల్ డ్రెస్ వేసుకున్న కూడా వారిని అపార్థంగా మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, ప్రిన్సిపాల్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, స్వేరోస్ రాష్ట్ర ఈసీ నెంబర్ మారేపల్లి మనోజ్ పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పనులకు శ్రీకారం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంగర గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలు, నిరుద్యోగ కూలీలకు ఆర్థిక భరోసా కల్పించే కీలక పథకమని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి అర్హుడైన ఉపాధి కూలీకి పని దొరికేలా చర్యలు తీసుకుంటామని, వంద రోజుల ఉపాధి లక్ష్యాన్ని సాధించేందుకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి సాధించడమే కాకుండా కూలీల జీవనోపాధి మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభించామని చెప్పారు. పనుల అమలులో పారదర్శకత, నాణ్యత, వేగంకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రజితతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# కేంద్రపై పోరాడుదాం..

- హక్కులు కాలరాసేందుకే నూతన కార్మిక చట్టాలు
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- పలు కార్మిక సంఘాలతో సన్నాహక సమావేశం

**హనుమకొండ, మన చౌరాస్తా :** కార్మికుల హక్కులను కాలరాసేందుకే కేంద్ర ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని, వీటికి నిరసనగా కార్మిక లోకం ఉద్యమించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. హన్మకొండలోని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యోగ కార్మిక హక్కుల సాధనలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశాన్ని మంగళవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 11న వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12 గురువారం రోజున జరిగే జాతీయ సార్వత్రిక కార్మికుల సమ్మెలో అన్ని సంఘాలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నూతన కార్మిక చట్టాల కారణంగా కార్మికులు వారి కనీస హక్కులను కోల్పోతున్నారని అన్నారు. పనికి తగ్గ వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు. మేనేజ్మెంట్ వారి పరిశ్రమలో పని చేసే ఉద్యోగిని హైర్ అండ్ ఫైర్ విధానంలో తీసుకొనే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం హక్కుల సాధనకు ఉద్యమిస్తే వారిని తొలగించే ప్రమాదంలో ఉద్యోగులు ఉంటారని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు పొందలేని పరిస్థితి భవిష్యత్‌లో రాబోతోందని ఈ నూతన కార్మిక చట్టాల ద్వారా వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు. జాతీయ సార్వత్రిక సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న బీఆర్టీయూ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సారంగపాణి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు , ఎంపటీపీడీయూ అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు అంతా రెడీ

- అందరూ సహకరించాలి
- ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా లో మున్సిపల్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అయి సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందని తెలిపారు. అలాగే జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులకు గాను 66 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు తో పాటు స్టేషన్ ఘన్‌పూర్ లో 18 వార్డులకు 36 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే జిల్లాలో రేపు జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 62, 595 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందులో జనగామ మొత్తం 44,045 ఓటర్ల లో పురుషులు 21,358, స్త్రీలు 22,678 ఓటర్లు, ఇతరులు 9 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలో మొత్తం 18,550 మంది ఓటర్లకు పురుషులు 8,913 మంది స్త్రీలు 9,636 మంది అలాగే ఇతరులు ఒక్కరు ఓట హక్కు కలిగి ఉన్నారని, వీరందరు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జనగామ మున్సిపాలిటీలో 80 మంది ప్రిసైడింగ్ అధికారులు, 80 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు మరియు 240 ఇతర పోలింగ్ అధికారులు అలాగే స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్‌లో 44మంది ప్రిసైడింగ్ , 44 మంది సహాయ ప్రిసైడింగ్ మరియు 132 మంది ఇతర పోలింగ్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. అలాగే జనగామ మున్సిపాలిటీలో 28 , స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటికి 9 మంది మైక్రో అబ్జర్వర్స్ను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల సజావుగా, పారదర్శకంగా , ప్రశాంత వాతావరణలో ఎన్నికలు జరుపుటకు ప్రజలు సహకరించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే సమయంలో 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, బ్యాంక్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్డ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే ఎం.పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు జరుతుందని, స్టేషన్ ఘన్పూర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ (జూనియర్‌కాలేజ్), అలాగే జనగామలో ఏకశిల బీఈడీ కాలేజ్ ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు.





# wanted

## విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

**manachourasta@gmail.com**

**8555800812** **9676400812**

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**